క్లుప్తంగా

గ్యాస్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

బనగానపల్లె రూరల్ : గ్యాస్ ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బనగానపల్లె అగ్నిమాపకశాఖ అధికారి నరసింహులు తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని అవుకుమెట్ట సర్కిల్‌లో ప్రజలకు గ్యాస్ ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్యాస్ లీకేజీని రెగ్యులేటర్ సాయంతో అరికట్టే విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించారు.

తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

కోవెలకుంట్ల: పట్టణంలో ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో తెలుగు సంవత్సరాది క్యాలెండర్లను మంగళవారం ఆవిష్కరించారు. స్టేట్‌బ్యాంకు, ఆంధ్రప్రగతి గ్రామీణ, యూనియన్, సహకార, టౌన్ బ్యాంకులతోపాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రబోధ సేవాసమితి అధ్యక్షుడు జనార్దన్ ఆధ్వర్యంలో క్యాలెండర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సమితి నాయకులు రామసుబ్బారెడ్డి, మధుసూదన్, వెంకటరమణ, సుధాకర్, వెంకటసుబ్బయ్య, చౌడయ్య, చరణ్, రాజ్యలక్ష్మి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వెబ్‌నార్‌కు విశేష స్పందన



వెబ్ సెమినార్‌ను పర్యవేక్షిస్తున్న ప్రిన్సిపాల్ భారతి

డోన్ టౌన్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జంతుశాస్త్రంపై నిర్వహించిన ఆన్‌లైన్ వెబ్ సెమినార్‌కు అధ్యాపకులు, విద్యార్థుల నుంచి విశేష స్పందన వచ్చినట్లు ప్రిన్సిపాల్ భారతి తెలిపారు. జంతుశాస్త్రం విభాగం అధిపతి డాక్టర్ లక్ష్మయ్య ఆధ్వర్యంలో కడప, అనంతపురం ఆర్ట్స్ కళాశాలల జంతుశాస్త్రం విభాగం అధిపతులు సావిత్రి, రాజశేఖర్ ఉదయం 10.30 నుంచి 12.30గంటల వరకు సెమినార్ నిర్వహించారు. జీవశాస్త్రం సరిహద్దులు, పరిశోధనలో కొత్త క్షితిజాలను ఆవిష్కరించడం అనే అంశాలపై నిర్వహించిన ఈ వెబ్ సెమినార్‌కు దాదాపు 60 కళాశాలల నుంచి అధ్యాపకులు, విద్యార్థులు ఆన్‌లైన్‌లో హాజరైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

చోరీయత్నం విఫలం

కోవెలకుంట్ల: పట్టణంలోని సంతపేటలో సోమవారం రాత్రి వెంకటసుబ్బారెడ్డి ఇంట్లో చోరీ ప్రయత్నం జరిగింది. స్థానికుల సమాచారం మేరకు.. వెంకటసుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు రాత్రి భోజనం అయ్యాక ఇంటి ఆవరణలో నిద్రకు ఉపక్రమించారు. ఇదే కాలనీకి చెందిన కొందరు యువకులు తాళం పగలగొట్టి ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. తలుపు శబ్దం రావడంతో వెంకటసుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు లైటు వేయగా యువకులు పరారయ్యారు. ఈ క్రమంలో దొంగతనానికి వచ్చిన ఓ యువకుడి సెల్‌ఫోన్ అక్కడే పడిపోయింది. మంగళవారం ఉదయం ఆ సెల్‌ఫోన్‌ను పోలీసులకు ఇవ్వడంతో ఫోన్ ఆధారంగా ఆ యువకులను అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. దొంగతనానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నేడు కార్యకర్తలతో మంత్రి బుగ్గన సమావేశం

బేతంచెర్ల: పట్టణంలోని షిర్డీ సాయి బాబా కల్యాణ మండపంలో బుధవారం ఉదయం 10:30 గంటలకు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మండలంలోని నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న సమావేశానికి నాయకులు,కార్యకర్తలు తప్పక హాజరు కావాలని సూచించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని యగ్రగుడికి చెందిన కంపల్ల సుబ్బరాయుడు(41) రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మంగళవారం మృతి చెందినట్లు ఏఎస్ఐ గోవిందునాయక్ తెలిపారు. ఈనెల 2న సుబ్బరాయుడు మెయిన్ రోడ్డులో ఆటో దిగి ఇంటికి వెళ్తున్న సమయంలో ట్రాక్టర్ ఢీకొనడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స కోసం కుటుంబ సభ్యులు హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. మృతుని సోదరి బత్తుల రంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఏఎస్ఐ పేర్కొన్నారు.

ఉద్యోగులకు సత్కారం



సుదర్శన్‌రావును సత్కరిస్తున్న డీఎం శశిభూషణ్

డోన్ టౌన్ : ఉత్తమ సేవలు అందజేసిన ఆర్టీసీ ఉద్యోగులను మంగళవారం డీఎం శశిభూషణ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. స్థానిక డిపో గ్యారేజీలో కండక్టర్లు మౌలాలీ, నాగన్న, సుదర్శనరావు, డ్రైవర్లు దేవేంద్రుడు, ఓబులేసు, హుస్సేన్, సూపర్‌వైజర్ జిలానీ, భద్రతా దళ విభాగం కేబీ కుమార్, గ్యారేజ్ సిబ్బంది లోకేష్, బాషాకు డీఎం ప్రశంసా పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు.

రామాయణాన్ని చదవాలి

డోన్ టౌన్ : ప్రజల జీవితంతో ముడిపడి ఉన్న వాల్మీకి రామాయణాన్ని ప్రతి ఒక్కరూ చదివి అనుసరించాలని ప్రముఖ కవి, రాజహంస బిరుదాంకితుడు, తెలుగు పండితుడు డాక్టర్ తొగట సురేష్‌బాబు సూచించారు. స్థానిక పాతపేట రాముల దేవాలయంలో ఉగాది పర్వ దినం రోజు మొదలు పెట్టిన రామాయణ ప్రవచనాన్ని మంగళవారం ముగిసింది. అనంతరం తొగట సురేష్‌బాబును సత్కరించారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో...

అన్ని సామాజిక వర్గాలకు న్యాయం

- పార్టీలు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాల వర్తింపు
- పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సీఎం జగనన్న పాలన
- ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి,



టీడీపీ వీడి మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్న వెంకటేశ్వరరెడ్డి సోదరులు

డోన్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరిగిందని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీలు, కులమతాలు, వర్గాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కిందన్నారు. స్థానిక 13వ వార్డు కౌన్సిలర్ టమటం దినేష్‌గౌడ్ స్వగృహంలో మంగళవారం నిర్వహించిన గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మంత్రి బుగ్గన మాట్లాడారు. పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగించినందున నేడు పేద కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోగలిగాయన్నారు. ఈ విషయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారని మంత్రి కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించి సముచిత స్థానాలు కల్పించిన ఘనత కూడా జగనన్నకే దక్కుతుందన్నారు. మహిళల ఆర్థిక స్వావలంభన కోసం ఇళ్లస్థలాలు, రుణాలు లాంటివి నేరుగా వారి పేరుపైనే ఇవ్వడం జరిగిందన్నారు. సంక్షేమ కార్యక్రమాలు మరింతగా మెరుగపరిచి పేదల ఆర్థిక స్థితిగతులను ఉన్నతస్థాయికి తీసుకువచ్చేందుకు మరొక్కసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని మంత్రి గౌడ కులస్తులను కోరారు. నీతి, నిజాయితీ, నిబద్ధతతో డోన్‌లోని గౌడ కులస్తులు తమవెంట ఉండడం అభినందనీయమని, అన్నివిధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో డోన్ గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యంగౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు మార్కాపురం శ్రీను, అల్వాల రఘురాముడు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన ఎర్రగుంట్లపల్లె వెంకటేశ్వరరెడ్డి సోదరులు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలతో పాటు చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. స్థానిక స్వగృహంలో మంగళవారం ఉదయం ప్యాపిలి మండలం ఎర్రగుంట్లపల్లె గ్రామ టీడీపీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, ఆయన సోదరులు రజనీకాంత్‌రెడ్డి, ధీరజ్‌రెడ్డి, మహిధర్ రెడ్డి, భరత్‌రెడ్డి, శివారెడ్డి మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి మంత్రి వైఎస్సార్‌సీపీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, డోన్ నియోజకవర్గంలో మంత్రి బుగ్గన చేసిన అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులమై వైఎస్సార్‌సీలో చేరుతున్నట్లు వెంకటేశ్వరరెడ్డి సోదరులు తెలిపారు. కార్యక్రమంలో ప్యాపిలి జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరాంరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ బోరెడ్డి పుల్లారెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వరరెడ్డి, ప్యాపిలి సింగిల్‌విండో అధ్యక్షుడు గడ్డం భువనేశ్వరరెడ్డి, నాయకులు భూశెట్టి చిన్నసుంకయ్య, బోరెడ్డి రామచంద్రారెడ్డి, రాజా మురళీకృష్ణ, గజేంద్రారెడ్డి, నాగభూషణంరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పెద్దపూజెర్ల సర్పంచ్ శ్రీరాములు, న్యాయవాది విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు

ప్యాపిలి: ప్యాపిలి మండలంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. మంగళవారం స్థానిక లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నిర్వహించిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశంలో వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. మాధవరం గ్రామానికి చెందిన తుగ్గలి వెంకట నాగప్ప, బాలకృష్ణ, సుబ్బయ్య, వంకల బాలకృష్ణ, జలదుర్గం కృష్ణమూర్తితో పాటు 50 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. వెంగళాంపల్లి గ్రామానికి చెందిన కంబగిరి స్వామి, సురేశ్, కమలాకర్, రాజు, వెంకటేశ్ తదితరులతో పాటు మరో 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. అదేవిధంగా ఓబులదేవరపల్లి గ్రామానికి చెందిన సూగూరు వెంకటేశ్, చాకలి జగదీశ్, దాసరి మద్దయ్య తదితరులతో పాటు 15 కుటుంబాలు టీడీపీని వైఎస్సార్‌సీపీలో చేరాయి. వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి మంత్రి బుగ్గన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు.




వైఎస్సార్‌సీపీలోకి చేరిన మాధవరం టీడీపీ కార్యకర్తలతో మంత్రి బుగ్గన



వైఎస్సార్‌సీపీలోకి చేరిన ఓబులదేవరపల్లి టీడీపీ కార్యకర్తలు

సంక్షేమం, అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీకీ పట్టం కట్టండి



గాయత్రి నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న చలంరెడ్డి

బేతంచెర్ల: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు ప్రజలను కోరారు. మంగళవారం పట్టణంలోని సబ్ రిజిష్టర్ కాలనీ, గాయత్రి నగర్,సంజీవనగర్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందజేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఇబ్రహీం, చింతల నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు దస్తగిరి, బుగ్గన భాస్కర్‌రెడ్డి, రమణారెడ్డి, సలీం, ఖాజా, సుల్తాన్, డక్కి శేఖర్, మల్లిరెడ్డి, నజీర్, మనోహర్, రమేష్ రెడ్డి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామాలు

కొలిమిగుండ్ల: మండలంలో వలంటీర్ల రాజీనామాలు కొనసాగుతున్నాయి. రెండో రోజు మంగళవారం తిమ్మనాయినపేట, పెద్ద వెంతుర్ల, ఉమ్మాయిపల్లె, బెలుం తదితర గ్రామాలకు సంబంధించిన 70 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ సాయిక్రిష్ణకు అందజేశారు. మండలంలో 16 గ్రామ సచివాలయాల పరిధిలో 267 మంది వలంటీర్లు పని చేస్తుండగా ఇప్పటి వరకు 220 మంది రాజీనామాలు చేశారు. ప్రజలకు సేవచేసే అవకాశం లేకుండా టీడీపీ నాయకులు తమను దూరం పెట్టాలనే ఉద్దేశంతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారని వలంటీర్లు ఆరోపించారు.

నందవరంలో వలంటీర్లు....

బనగానపల్లె రూరల్ : మండలంలోని నందవరం గ్రామ సచివాలయం-1,2 పరిధిలో సేవలందించే వలంటీర్లు విక్రమ్, ఉదయ్‌ఆచారి, సురేష్, చాంద్‌బాషా, నాగేంద్ర, విశ్వనాథ్, రవి స్వచ్ఛంద రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి మహేష్‌కు మంగళవారం అందజేశారు.

చెరువుపల్లెలో..

బనగానపల్లె రూరల్ : మండలంలోని చెరువుపల్లె గ్రామ సచివాలయంలో విధులు నిర్వహించే 15 మంది వలంటీర్లు తమ స్వచ్ఛంద రాజీనామా పత్రాలను మంగళవారం పంచాయతీ కార్యదర్శి సాయిరేణుకకు అందజేశారు. వలంటీర్లు మధు, రియాజ్, ఖలీల్‌బాషా, సుగుణాకర్‌గౌడ్, మహేంద్ర, రాజు, శ్రీనాథ్, సూరిబాబు, శేఖర్, రాజాకుళ్లాయి, మాసుంబి, మాధవి, హుస్సేన్‌బీ చంద్రావతి, నాగలచ్చమ్మ రాజీనామా పత్రాలను కార్యదర్శికి సమర్పించారు. టీడీపీ వారు చేసిన ఫిర్యాదు మూలంగానే ఎన్నికల కమిషన్ వలంటీర్లను ప్రజాసేవకు దూరం పెట్టిందని, దీంతో పింఛన్‌దారులు ఇబ్బందులు పడ్డారని వలంటీర్లు ఆందోళన వ్యక్తం చేశారు.

నామినేషన్ ప్రక్రియపై హెల్ప్ డెస్క్



సమావేశంలో మాట్లాడుతున్న మహేశ్వరరెడ్డి

డోన్ టౌన్ : మే నెల 13న జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు నామినేషన్ ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, డోన్ ఆర్డీఓ మహేశ్వరరెడ్డి తెలిపారు. స్థానిక కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియపై డీఎస్పీ శ్రీనివాసరెడ్డితో కలిసి మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు ఆసక్తి అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయవచ్చన్నారు. నామినేషన్లను 26వ తేదీన స్క్రూట్నీ చేస్తామని, ఉప సంహరణకు 29వ తేదీ వరకు గడువు ఉంటుందన్నారు. ఓటింగ్ ముగిశాక ఈవీఎం మిషన్లను నంద్యాల సమీపంలోని శాంతిరామ్ మెడికల్ కళాశాలలోని కౌటింగ్ కేంద్రానికి తరలిస్తామన్నారు.

నేటి నుంచి నామినేషన్ దరఖాస్తు,అఫిడవిట్లు ఉచితంగా అందజేస్తాం

ఎమ్మెల్యేగా పోటీ చేసే అభ్యర్థికి నామినేషన్ సెట్, అఫిడవిట్లు నేటి నుంచి ఉచితంగా అందజేస్తామన్నారు. పోటీ చేసే అభ్యర్థి ఆంధ్రప్రదేశ్‌లోని 175 శాసన సభ స్థానాల పరిధిలో ఎక్కడైనా ఓటు హక్కు కల్గి ఉండాలన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి

త్వరలో జరుగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి సూచించారు. త్వరలో నామినేషన్ రోజు కేంద్రానికి వంద మీటర్ల దూరం వరకు ర్యాలీలను అనుమతిస్తామన్నారు. అయితే ముందస్తు అనుమతులు తప్పని సరి అన్నారు. సమావేశంలో డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ మాధవకృష్ణారెడ్డి, సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ శరత్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో అగ్రగామిగా డోన్



ప్రచారం నిర్వహిస్తున్న బుగ్గన అర్జున్‌రెడ్డి



మహిళలతో మాట్లాడుతున్న అర్జున్‌రెడ్డి

డోన్ : రాష్ట్రంలోనే డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన ఘనత మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికే దక్కిందని ఆయన తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 12వ వార్డులో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, కౌన్సిలర్లు మహేశ్వరరెడ్డి, స్వర్ణలత ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని గుర్తు చేశారు. సంక్షేమ పాలన కొనసాగించేందుకు ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని, ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని మరోమారు గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పోస్టు పసాద్, నాయకులు దినేష్‌గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు రాజవర్దన్, కౌన్సిలర్లు ఆర్ట్ రమణ, రైల్వే నాగేంద్ర, సుంకన్న, వెంకట్రాముడు, మల్లికార్జునరెడ్డి శరత్, పట్టణ అధ్యక్షుడు కురుకుందు హరి, నాయకులు వడ్డె జనార్దన్, అశోక్, రమేష్, పెయింటర్ వెంకటేష్, తిరుపతయ్య, రాజశేఖర్, మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.

5వ వార్డులో కౌన్సిలర్ల ప్రచారం

పట్టణంలోని 5వ వార్డులో మంగళవారం కౌన్సిలర్లు మిట్టా ఉమామహేశ్వరి, శివలక్ష్మి, స్వర్ణలత, టమటం లక్ష్మీదేవి, పాలుట్ల మీనాక్షి, మేకల విమల, బోయ సుమలత, బుర్రు అరుణ, ఇంధియాజ్ కాలేషా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలు ఇంకా ఆర్థికాభివృద్ధి చెందేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీని గెలిపించాలని వారు కోరారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి

డోన్: ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి ప్రజలను కోరారు. మండల పరిధిలోని పెద్దమల్కాపురం, వలసల గ్రామాలలో మంగళవారం ఆయన విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం ప్రజలతో అర్జున్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి మేలు జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజ్‌కుమార్‌యాదవ్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామచంద్రుడు, పారిశ్రామిక వేత్త గోపాల్‌రెడ్డి, వలసల గ్రామ నాయకులు హనుమంత్‌రెడ్డి, మురళీ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులకు ఓటు అడిగే హక్కు లేదు



బందార్లపల్లె రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్

- రోడ్‌షోలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

కొలిమిగుండ్ల: ప్రజల సమస్యలను అధికారంలో ఉండగా నిర్లక్ష్యం చేసిన టీడీపీ నాయకులు ఓటు అడిగే హక్కు లేదని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు కాటసాని ప్రసాదరెడ్డితో కలిసి బెలుం శింగవరం, బందార్లపల్లె, తుమ్మలపెంట, గొర్విమానుపల్లె గ్రామాల్లో ఎమ్మెల్యే కాటసాని రోడ్‌షో నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు, పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో బనగానపల్లె నియోజకవర్గంలో వివిధ సంక్షేమ పథకాల రూపంలో ప్రజల బ్యాంక్ అకౌంట్లలో రూ.1,645 కోట్లు జమ చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలను జగన్ అన్ని విధాలా ఆదుకున్నారని చెప్పారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మళ్లీ సీఎంగా చేసుకుంటే ప్రజలకు మరింత సుపరిపాలన అందుతున్నారు. టీడీపీ నాయకులు సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా తప్ప గ్రామాల్లో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అందించిన దాఖలాలు లేవన్నారు. ఎవరి పాలనలో మేలు జరిగిందో ఒక్క సారి ఆలోచించాలన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌పైన దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని ఖండించారు. అధికారంలోకి వస్తే అంతుచూస్తామని టీడీపీ నాయకులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, రాక్షసుల్లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సీఎం జగన్ పాలనలో ప్రజలు ప్రశాంత జీవనం గడుపుతున్నారని గుర్తు చేశారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండే కాటసాని కావాలో, ఫోన్ కూడా ఎత్తని బీసీ జనార్దన్‌రెడ్డి కావాలనో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. టీడీపీ నాయకుల మాయ మాటలు నమ్మితే ఐదేళ్ల పాటు పడరాని పాట్లు పడాల్సి వస్తుందన్నారు. మే13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను,ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ మొలక రాజారెడ్డి, నాయకులు బాలకంబయ్య, గోపాల్‌రెడ్డి, పేరం రాంశంకర్‌రెడ్డి, కోటా నాగేశ్వరరెడ్డి,రమణారెడ్డి, తిమ్మారెడ్డి, యాతం శివరామిరెడ్డి, బాల వెంకటరెడ్డి, ఉయ్యాల మహేశ్వరరెడ్డి, రామచంద్రుడు, నాగమల్లేశ్వరరెడ్డి, గంగిరెడ్డి, రామాంజనేయులు, తోట మల్లేశ్వరరెడ్డి,యాతం పెద్దిరెడ్డి, లక్ష్మిరెడ్డి, బాలస్వామిరెడ్డి,తోట శివలింగారెడ్డి, బీవీ జగన్, కుమార్, గుర్రన్న,కంబగిరిస్వామి,తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలపెంటలో టీడీపీకి షాక్

మండల పరిధిలోని తుమ్మలపెంటలో టీడీపీకి భారీ షాక్ తగిలింది. మంగళవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి సమక్షంలో 20 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. తోట సాంబశివారెడ్డి, తోట శ్రీనివాసులురెడ్డి, తోట ఈశ్వరరెడ్డి, తోట శివకృష్ణారెడ్డి, నారాయణ, కోన రంగయ్య,అంబటి ఈశ్వరరెడ్డి, శివశంకరరెడ్డి, ఓబులేసు, మాపీరా, హాజీపీరా, హరి, రారాజు, షకూర్, వలి, లక్ష్మిరెడ్డి తదితరులకు ఎమ్మెల్యే కాటసాని కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు తోట మల్లేశ్వరరెడ్డి, యాతం పెద్దిరెడ్డి, బాలస్వామిరెడ్డి, లక్ష్మిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక




వైఎస్సార్‌సీపీలో చేరినవారితో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

కోవెలకుంట్ల: పట్టణ శివారులోని ఇందిరమ్మ కాలనీకి చెందిన 50 కుటుంబాలు మంగళవారం టీడీపీని వీడి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. కాలనీకి చెందిన నక్కల చంద్ర, నక్కల బాలుడు, నక్కల నారాయణమ్మ, నక్కల దస్తగిరమ్మ, ఖాసీం, అబ్దుల్, ఉసేన్ వలి, నాగార్జున, మద్దిలేటి, చీమల శ్రీను, దస్తగిరి, నాగరాజు, కామేశ్వరి, చరిత, మౌనిత, పద్మ, కోటె బాలరాజు, వీరభద్ర సంఘానికి చెందిన మలయ్య, ఎల్లప్ప, నడిపి రంగడు, తిమ్మప్పతో పాటు మరో 27 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్యే కాటసాని వారందరికీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన మెచ్చి పార్టీలో చేరామని ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు తెలిపారు.

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండవసారి సీఎం చేసేందుకు సిద్ధం

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండవసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే కాటసాని తెలిపారు. అర్హతే ప్రామాణికంగా కుల, మతాలు, రాజకీయాలకు అతీతంగా నవరత్న పథకాలు అమలు చేసి ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. మోసపూరిత వాగ్దానాలతో ప్రజల్లోకి వస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని ప్రజలు ఛీదరించుకుంటున్నారన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో కూటమికి ఓటమి తప్పదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జున రెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీ ఆర్ సూర్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్, సీనియర్ న్యాయవాది వాసగిరి కృష్ణమూర్తి, రైతు సంఘం నాయకులు కానాల రవీంద్రనాథరెడ్డి, న్యాయ విభాగ జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చిక్కేపల్లి ప్రసాద రెడ్డి, సిద్ధయ్య, సుబ్బయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.


మరోసారి ఆశీర్వదించండి



ప్రచారం నిర్వహిస్తున్న చల్లా విఘ్నేశ్వర రెడ్డి

అవుకు : ప్రజల వద్దకే పాలనా సాగిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఎంపీపీ చల్లా రాజశేఖర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డిలు కోరారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ అవుకు ఉపసర్పంచ్ చల్లా రఘునాథ్‌రెడ్డి, నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి ముడియాల జయచంద్రారెడ్డి, నాయకుడు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి వారు అవుకు పట్టణంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో పేద ప్రజల ఆర్థిక ఇబ్బందులు తొలగిపోయాయని, అభివృద్ధి అంటే ఏమిటో చూపించారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పోచా బ్రహ్మానందరెడ్డి, కాటసాని రామిరెడ్డికి భారీ మెజార్టీని అందించాలని ప్రజలను అభ్యర్థించారు. నాయకులు చల్లా ప్రణవనాథ్ రెడ్డి, బలిజ, బెస్త, రజక, ముస్లిం, ఆర్య వైశ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు గెలిపించండి



యాగంటిపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాటసాని జయమ్మ, కాటసాని మేధాశ్రీరెడ్డి

బనగానపల్లె : సంక్షేమ పథకాలు ఇలా కొనసాగించేందుకు వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ, కోడలు మేధాశ్రీరెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని యాగంటిపల్లెలో మంగళవారం సాయంత్రం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి వస్తే ప్రస్తుతం పేదలందరికీ అందిస్తున్న సంక్షేమ పథకాలు రద్దు చేస్తారన్నారు. ప్రభుత్వ పథకాలపై జన్మభూమి కమిటీ సభ్యుల పెత్తనం ఉంటుందన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజలను మభ్యపెట్టేందుకు మళ్లీ గ్యారెంటీలు అంటున్న చంద్రబాబుకు ఓటుతో గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండివరలక్ష్మీ, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మీదేవి, బనగానపల్లె ఎంపీటీసీ సభ్యురాలు జీటి శ్రీవేణి, వైఎస్సార్‌సీపీ నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి, శివప్రసాదరెడ్డి, కళాధర్ రెడ్డి, వెంకటరాముడు, చిన్నపుల్లారెడ్డి, కృష్ణామోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మన్మథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక విద్యతో ఉజ్వల భవిష్యత్తు

బనగానపల్లె రూరల్ : ప్రస్తుతం సాంకేతిక విద్య అభ్యసించే విద్యార్థినీ, విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వాసవి అకాడమీ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం బనగానపల్లెలోని వాసవీ పాలిటెక్నిక్ కళాశాలలోని విద్యార్థులకు ప్రతిభ స్కాలర్ షిప్‌ల పంపిణీ ప్రిన్సిపాల్ రమణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులుతోపాటు కమిటీ సభ్యులు బైసాని నాగశేష, లగిశెట్టి సుదర్శన్ మాట్లాడారు. 20 ఏళ్ల నుంచి ప్రతిభ స్కాలర్‌షిప్‌లను హైదరాబాద్ వాసవీ అకడమి ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్నామన్నారు. కళాశాలలోని అన్ని గ్రూప్‌లో ఐదుగురు విద్యార్థుల ప్రకారం ఉత్తమ మార్కులు సాధించిన వారికి వరుసగా రూ.5వేలు, రూ.4వేలు, రూ.3వేలు, రూ.2వేలు, రూ.వెయ్యి చొప్పున మొత్తం రూ.4.50 లక్షలు అందజేశారు.